# లంబకోణ త్రిభుజ భుజాలు 3మీ., 4మీ. వైశాల్యం ఎంత?

## త్రిభుజాలు

**నవంబర్ 22వ తేదీ తరువాయి..**

### MODEL - IV

1. లంబకోణ త్రిభుజములో భుజముల కొలతలు 3సెం.మీ., 4 సెం.మీ. అయిన దీనిలో ఏర్పర్చగల అతిపెద్ద దీర్ఘచతురస్ర వైశాల్యం
   1) 4 సెం.మీ  2) 12 సెం.మీ
   3) 6 సెం.మీ  4) 3 సెం.మీ

**వివరణ :**

దత్తాంశం ప్రకారం లంబకోణ త్రిభుజ భుజములు

$a = 3, b = 4$

$\therefore$ అతిపెద్ద దీర్ఘ చతురస్ర వైశాల్యము $= \frac{1}{4}ab$

$= \frac{1}{4} \times 3 \times 4$

$= 3$ సెం.మీ.

2. లంబకోణ త్రిభుజ భుజములు వరుసగా 5సెం.మీ., 12 సెం.మీ అయిన పరివృత్త వ్యాసార్ధం ఎంత ?
   1) 13 సెం.మీ  2) 6.5 సెం.మీ
   3) 8.5 సెం.మీ  4) 11.5 సెం.మీ

**వివరణ :**

$a = 5, b = 12$

కర్ణము పొడవు $d = \sqrt{5^2 + 12^2}$

$= \sqrt{25+144} = \sqrt{169} = 13$

పరివృత్త వ్యాసార్ధం = $\frac{\text{కర్ణము}}{2}$

$= \frac{13}{2}$

= 6.5 సెం.మీ.

3. లంబకోణ త్రిభుజ భుజములు 7సెం.మీ., 24 సెం.మీ అయిన చుట్టుకొలత ఎంత ?
   1) 56 సెం.మీ  2) 33 సెం.మీ
   3) 64 సెం.మీ  4) 49 సెం.మీ

**వివరణ :**

$a = 7, b = 24$

$d =$ కర్ణము $= \sqrt{7^2 + 24^2}$

$= \sqrt{49+576}$

$= \sqrt{625} = 25$ సెం.మీ




చుట్టుకొలత $= a + b + d$

$= 7 + 24 + 25$

= 56 సెం.మీ.

4. ఒక లంబకోణ త్రిభుజ వైశాల్యం 84 చ.సెం.మీ దాని భుజములలో ఒకటి 7 సెం.మీ. అయిన దాని చుట్టుకొలత (సెం.మీ.లలో) ఎంత ?
   1) 56 సెం.మీ  2) 54 సెం.మీ
   3) 65 సెం.మీ  4) 49 సెం.మీ

**వివరణ :**

లంబకోణ త్రిభుజ వైశాల్యము $= \frac{1}{2}ab$

$\Rightarrow \frac{1}{2}ab = 84$

$\Rightarrow \frac{1}{2} \times 7 \times b = 84$

$\Rightarrow b = 24$ సెం.మీ.

$\therefore a = 7, b = 24$

$\therefore$ కర్ణము $= \sqrt{7^2 + 24^2}$

$= \sqrt{49+576} = \sqrt{625} = 25$

$\therefore$ చుట్టుకొలత $= a + b + d = 7 + 24 + 25$

= 56 సెం.మీ.

5. ఒక లంబకోణ త్రిభుజ చుట్టుకొలత 40 సెం.మీ మరియు ఆత్రిభుజ వైశాల్యము 60 చ.సెం.మీ. అయిన దాని కర్ణము పొడవు
   1) 25 సెం.మీ  2) 15 సెం.మీ
   3) 17 సెం.మీ  4) 13 సెం.మీ

**వివరణ :**

దత్తాంశం ప్రకారం లంబకోణ త్రిభుజ చుట్టుకొలత $= 40cm$

అనగా $a + b + d = 40$

$\Rightarrow a + b = 40 - d$.............(1)

మరియు $\Delta$ వైశాల్యం $= 60$

$\Rightarrow \frac{1}{2}ab = 60$

$\Rightarrow ab = 120$.................(2)

$a^2 + b^2 = (a+b)^2 - ab$ అని తెలుసు

$= (40-d)^2 - 2(120)$

$\because (1),(2)$ ల నుండి

$= 1600 - 80d + d^2 - 240$

$\Rightarrow \cancel{d^2} = 1600 - 80d + \cancel{d^2} - 240$

$\Rightarrow 80d = 1360$

$\because$ లంబకోణ త్రిభుజం

$d = \sqrt{a^2 + b^2}$

$\therefore d^2 = a^2 + b^2$

$\Rightarrow d = \frac{136}{8} = 17$

$\Rightarrow \boxed{d = 17cm}$

6. ఒక లంబకోణ త్రిభుజ లంబకోణ భుజాలు 3మీ, 4మీ అయిన ఆ త్రిభుజము వైశాల్యము ఎంత ?
   1) 7 చ.మీ.  2) 6 చ.మీ.
   3) 12 చ.మీ.  4) 8 చ.మీ.

**వివరణ :**

లంబకోణ త్రిభుజవైశాల్యం $= \frac{1}{2} \times a \times b$

$= \frac{1}{2} \times 3 \times 4$

= 6 సెం.మీ.

7. ఒక లంబకోణ త్రిభుజములో లంబకోణాన్ని ఏర్పరుచు భుజాల పొడవులు వరుసగా 5సెం.మీ. మరియు 12 సెం.మీ అయిన దాని కర్ణము పొడవు
   1) 14 సెం.మీ  2) 17 సెం.మీ
   3) 13 సెం.మీ  4) 16 సెం.మీ

**వివరణ :**

లంబకోణ త్రిభుజ భుజాలు $a = 5, b = 12$

కర్ణము పొడవు $d = \sqrt{a^2 + b^2}$

$= \sqrt{5^2 + 12^2} = \sqrt{25+144}$

$= \sqrt{169}$

$= 13$

8. లంబకోణ త్రిభుజ ఒక భుజం పొడవు 8సెం.మీ. మరియు కర్ణము పొడవు 17 సెం.మీ. అయిన దాని వైశాల్యము (చ.సెం.మీ.లలో)
   1) 40 సెం.మీ  2) 50 సెం.మీ
   3) 60 సెం.మీ  4) 70 సెం.మీ

**వివరణ :**

భుజము $a = 8$ సెం.మీ

కర్ణము పొడవు $d = 17$ సెం.మీ

$\Rightarrow \sqrt{a^2 + b^2} = 17$

**టెట్, సీటెట్ ప్రత్యేకం**

$\Rightarrow a^2 + b^2 = 289$

$\Rightarrow 8^2 + b^2 = 289$

$\Rightarrow b^2 = 289 - 64 = 225$

$\Rightarrow b = 15$ సెం.మీ

$\Delta$ వైశాల్యము $= \frac{1}{2} \times a \times b$

$= \frac{1}{2} \times 8 \times 15$

= 60 చ.సెం.మీ.

### MODEL - V

- లంబకోణ సమద్విబాహు త్రిభుజం యొక్క కర్ణము పొడవు $m\sqrt{2}$ అయితే భుజం పొడవు m.
- లంబకోణ సమద్విబాహు త్రిభుజం యొక్క కర్ణము పొడవు m అయితే భుజం పొడవు $\frac{m}{2}\sqrt{2}$
- లంబకోణ సమద్విబాహు త్రిభుజం యొక్క కర్ణము పొడవు $m\sqrt{3}$ అయితే భుజం పొడవు $\frac{m}{2}\sqrt{6}$

**ఉదాహరణ :**

- లంబకోణ సమద్విబాహు త్రిభుజం యొక్క కర్ణము పొడవు $14\sqrt{2}$ సెం.మీ. అయితే భుజం పొడవు 14 సెం.మీ.
- లంబకోణ సమద్విబాహు త్రిభుజం యొక్క కర్ణము పొడవు 14 సెం.మీ. అయితే భుజం పొడవు $17\sqrt{2}$ సెం.మీ.
- లంబకోణ సమద్విబాహు త్రిభుజం యొక్క కర్ణము పొడవు $14\sqrt{3}$ సెం.మీ. అయితే భుజం పొడవు $7\sqrt{6}$ సెం.మీ.

**విజేత**

For Feedback...
vijetha.nt@gmail.com



బీవీ రమణ
డైరెక్టర్ ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571

1. సమద్విబాహు లంబకోణ త్రిభుజాన్ని 6 రెట్లు చేసిన వైశాల్యం ఎన్ని రెట్లు అగును
   1) 6 రెట్లు  2) 12 రెట్లు
   3) 36 రెట్లు  4) 64 రెట్లు

**వివరణ :**

లంబకోణ సమద్విబాహు త్రిభుజాన్ని 8 రెట్లు చేసిన

కర్ణము పొడవు 8 రెట్లు అగును

చుట్టుకొలత 8 రెట్లు అగును

వైశాల్యం $8^2$ = 64 రెట్లు అగును.

2. లంబకోణ సమద్విబాహు త్రిభుజవైశాల్యం 49 చ.సెం.మీ. అయిన కర్ణము కొలత
   1) 14 సెం.మీ.  2) 7 సెం.మీ.
   3) 49 సెం.మీ.  4) 24.5 సెం.మీ.

**వివరణ :**

దత్తాంశం ప్రకారం $\frac{d^2}{4} = 49$

$\Rightarrow d^2 = 49 \times 4$

$\Rightarrow d = 7 \times 2$

$\Rightarrow d = 14$ సెం.మీ.

3. ఒక లంబకోణ సమద్విబాహు త్రిభుజ చుట్టుకొలత$(4\sqrt{2}+4)$ సెం.మీ. అయితే దాని కర్ణం పొడవు... (సెం.మీ.లలో)
   1) $2\sqrt{2}$  2) 4
   3) $4\sqrt{2}$  4) 2

**వివరణ :**

$P = a(2+\sqrt{2}) = 4\sqrt{2} + 4$

$a(2+\sqrt{2}) - 2\sqrt{2}(2+\sqrt{2})$

$\Rightarrow a = 2\sqrt{2}$

కర్ణం $d = \sqrt{2}a = \sqrt{2} \times 2\sqrt{2} = 4$ సెం.మీ.

i) భుజం పొడవు $= \frac{d}{\sqrt{2}}$

ii) చుట్టుకొలత $= (\sqrt{2}+1)d$

iii) వైశాల్యం $= \frac{1}{4}d^2$